## కళాకారిణిని వరించిన అవార్డు



నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడకు చెందిన కళాకారిణి జ్యోతిని జాతీయ అవార్డు వరించింది. తెలుగు-వెలుగు సాహితీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్, జాతీయ సమాచార హక్కు కమిటీ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు జాతీయ సాహిత్య అకాడమీ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. ఇటీవల పలు కార్యక్రమాల్లో జ్యోతి కళాకారిణిగా ప్రతిభ చాటడంతో ఈ అవార్డు అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. - పెద్దకొత్తపల్లి

## బుగ్గపాడు మెగాఫుడ్ పార్కులో మౌలికవసతుల వృద్ధి: మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఏప్రిల్ 16(నమస్తే తెలంగాణ): ఖమ్మం జిల్లా బుగ్గపాడులో 60 ఎకరాల్లో రూ.109.59 కోట్లతో ఏర్పాటు చేసిన మెగాఫుడ్ పార్కులో మౌలిక వసతులను కల్పించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మెగా ఫుడ్ పార్కు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో వైవిధ్యమైన ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని చెప్పారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

















